**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.30-12-2021.**

## <u>ప్రమాదంలో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ప్రమాద బీమా చెక్‌ను అందించిన పోలీస్ కమీషనర్ గారు</u>

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీ విరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు కనుక, దీని వలన మరణించిన లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో రాత్రి గస్తీ విధులు నిర్వహిస్తూ ది.06.07.2021వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హోంగార్డు శ్రీ డి.అయ్యప్ప(37సం॥లు), (హెచ్.జి.నెం.1116) గారి సతీమణి శ్రీమతి శివ పార్వతికి New India Assurance (Accidental Death Insurance) వారి నుండి సేంక్షన్ అయిన రూ.10 లక్షల నగదు గల చెక్‌ను ది.30.12.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అందజేశారు.

ఈ కార్యక్రమంలో హోంగార్డ్సు డి.ఎస్.పి. శ్రీ ఐ.మోహన్ కుమార్ గారు, హోంగార్డ్సు ఆర్.ఐ. శ్రీ ఎస్.చంద్రమోహన్ గారు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --